ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 25.06.2026 సమయం:07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. సైబర్ మోసాలు అరికట్టేందుకు డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు, బ్యాంకుల మధ్య సమన్వయం అవసరమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

2. కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ఈరోజు నుండి మూడు రోజుల పాటు లండన్‌లో పర్యటిస్తారు.

3. తెలంగాణ, జార్ఖండ్, మహారాష్ట్ర, ఒడిశా, పశ్చిమ బెంగాల్, కర్ణాటక, కొంకణ్ ,గోవాలోని కొన్ని ప్రాంతాలలో ఈరోజు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది.

4. ఫిఫా ప్రపంచ కప్ ఫుట్ బాల్ లో భాగంగా మయామిలో జరిగిన మ్యాచ్‌లో బ్రెజిల్, స్కాట్లాండ్ పై 3-0 తేడాతో విజయం సాధించింది.

----------------------------

**PM-PRAGATI MEETING**

సైబర్ మోసాలు అరికట్టేందుకు డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు, బ్యాంకుల మధ్య సమన్వయం అవసరమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. నిన్న న్యూఢిల్లీలో జరిగిన 52వ ప్రగతి సమావేశంలో మోదీ మాట్లాడుతూ... ప్రజలను మోసం చేయడానికి డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లను దుర్వినియోగం చేయడంపై ఆందోళన వ్యక్తం చేస్తూ, అన్ని సంస్థలు సమన్వయంతో, సమయానుకూలంగా చర్యలు తీసుకోవాలన్నారు. చట్టాన్ని అమలు చేసే సంస్థలు, బ్యాంకులు, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల మధ్య సమన్వయం అవసరమని పేర్కొన్నారు.

అవగాహన కార్యక్రమాలతో పాటు సైబర్ మోసాల ఫిర్యాదులపై త్వరితగతిన నమోదు, స్పందన కోసం ఈ-జీరో ఎఫ్ఐఆర్ విధానాలను అందుబాటులోకి తెచ్చేలా రాష్ట్రాలు కృషి చేయాలని మోదీ కోరారు.

ఈ సమావేశంలో నాలుగు రాష్ట్రాల్లో సుమారు 30 వేల కోట్ల రూపాయల పెట్టుబడితో కూడిన రోడ్డు, విద్యుత్, ఇండస్ట్రియల్ కారిడార్, మెట్రో రైల్ రంగానికి చెందిన నాలుగు ప్రధాన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను మోదీ సమీక్షించారు. ప్రాజెక్టుల ఆలస్యం వల్ల వ్యయం పెరుగుతుందని, ప్రజలు, పరిశ్రమలు సకాలంలో ప్రయోజనాలను కోల్పోతారని మోదీ చెప్పారు. సంబంధిత మంత్రిత్వ శాఖలు, రాష్ట్ర ప్రభుత్వాలు పనులను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. సమర్ధవంతమైన ప్రణాళిక, సకాలంలో అమలు కోసం పీఎం గతిశక్తి జాతీయ మాస్టర్ ప్లాన్‌ను ఉపయోగించాలని సూచించారు. అలాగే టీబీ ముక్త్ భారత్ అభియాన్ ను ప్రధానమంత్రి సమీక్షించారు. అవగాహన కార్యక్రమాల కోసం NCC క్యాడెట్లు, మై భారత్ వాలంటీర్లను భాగస్వామ్యం చేయాలని సూచించారు.

**NSD**

------------------------

**PM ARMENIA**

అర్మేనియాలో జరిగిన పార్లమెంటరీ ఎన్నికల్లో విజయం సాధించినందుకు గాను ఆ దేశ ప్రధాని నికోల్ పషిన్యాన్ కి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు. పశ్చిమ ఆసియాలో ఇటీవలి పరిణామాల నేపథ్యంలో, ఇరాన్‌లో చిక్కుకుపోయిన భారతీయ పౌరులను సురక్షితంగా తరలించడంలో సహాయం చేసినందుకు మోదీ నికోల్ కు ధన్యవాదాలు తెలిపారు. వాణిజ్యం, రక్షణ, సాంకేతికత ,ప్రజల మధ్య సంబంధాలు వంటి కీలక రంగాలలో భారత్-అర్మేనియా మధ్య ఉన్న భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు ఇరు దేశాలు కట్టుబడి ఉన్నాయని సామాజిక మధ్యమ వేదికగా మోదీ పేర్కొన్నారు.

**NSD**

------------------------

**GOYAL-UK VISIT**

కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ఈరోజు నుండి మూడు రోజుల పాటు లండన్‌లో పర్యటిస్తారు.. భారత్-యూకే ఆర్థిక, వాణిజ్య ఒప్పందం వచ్చే నెల 15వ తేదీ నుండి అమలులోకి రానున్న నేపథ్యంలో ఈ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది.లండన్ పర్యటనలో భాగంగా, బ్రిటన్ వ్యాపార, వాణిజ్య శాఖ కార్యదర్శి పీటర్ కైల్‌తో గోయల్ ఉన్నత స్థాయి ద్వైపాక్షిక సమావేశాన్ని నిర్వహించనున్నారు. భారతీయ ఎగుమతుల మార్కెట్ పరిధిని పెంచేందుకు సంబంధించిన అంశాలపై ఇరు దేశాలు చర్చించనున్నాయి.

ఈ పర్యటనలో గోయల్ ఇండియా గ్లోబల్ ఫోరమ్  ప్రారంభ సెషన్‌లో ప్రసంగించడంతో పాటు HSBC, రోల్స్ రాయిస్ వంటి ప్రముఖ అంతర్జాతీయ కంపెనీల సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లతో సమావేశమవుతారు. 2030 నాటికి ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 120 బిలియన్ యూఎస్ డాలర్లకు చేర్చాలనే ఉమ్మడి లక్ష్య సాధనకు  ఈ పర్యటన దోహదపడుతుందని వాణిజ్య మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

**-------------------------**

**NITIN NABIN - MANGOES**

బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ ఢిల్లీలో 82 దేశాల దౌత్యవేత్తలకు ఒక ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమం కింద ఎంపిక చేసిన నాణ్యమైన భారతీయ మామిడి పండ్ల బాక్సులను పంపారు. ఈ ప్యాకెట్లలో గుజరాత్‌కు చెందిన గిర్ కేసర్, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన బంగినపల్లి, ఉత్తరప్రదేశ్‌కు చెందిన దస్సేరి , బెనారసి లంగ్రా వంటి మన దేశపు అత్యంత ప్రసిద్ధ నాలుగు రకాల మామిడి పండ్లను చేర్చారు. మామిడి పండ్లతో పాటు, నబిన్ ఒక లేఖను కూడా పంపారు. మామిడి పండును ఆతిథ్యం, స్నేహం , భారతదేశ వ్యవసాయ వారసత్వానికి చిహ్నంగా అభివర్ణిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. గతంలో ప్రధానమంత్రి  నరేంద్ర మోదీ మన్ కీ బాత్ కార్యక్రమంలో దేశంలోని వివిధ రకాల మామిడి పండ్ల గురించి ప్రస్తావిస్తూ, ప్రతి ప్రాంతానికి దాని స్వంత రుచి కలిగిన మామిడి పండు ఉంటుందని పేర్కొన్నారు.

**NSD**

-------------------------
**JAI SHANKAR**

సవాలుతో కూడిన ప్రపంచ పరిస్థితుల మధ్య భారత్-దక్షిణ కొరియా బంధాన్ని మరింత బలోపేతం చేసుకోవడం చాలా ప్రాముఖ్యమైనదని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ చెప్పారు. పరస్పర నమ్మకం ఉన్న దేశాలు మరింత సన్నిహితంగా కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. సియోల్‌లో దక్షిణ కొరియా విదేశాంగ మంత్రి చో హ్యున్‌తో జరిగిన సమావేశంలో ప్రారంభ ఉపన్యాసం చేస్తూ... ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితుల దృష్ట్యా నమ్మకమైన భాగస్వామ్య దేశాల మధ్య సహకారం అత్యంత కీలకమని స్పష్టం చేశారు.

**S/B – JAISHANKAR**

**NSD**

-------------------------
**United Nations forum**

యునైటెడ్ నేషన్స్ వేదికపై పాకిస్తాన్ కాశ్మీర్ అంశాన్ని లేవనెత్తడం పట్ల మన దేశం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇస్లామాబాద్ ఈ వేదికను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటోందని ఆరోపించడంతో పాటు, సహ-అధ్యక్ష పదవికి తగినట్లుగా నిష్పక్షపాతంగా వ్యవహరించకుండా, తన స్థానాన్ని దుర్వినియోగం చేస్తోందని తీవ్రంగా దుయ్యబట్టింది. న్యూయార్క్‌లోని ఐరాసలో భారత శాశ్వత ప్రతినిధి పి. హరీష్, పాకిస్తాన్ శాశ్వత ప్రతినిధి అసిమ్ ఇఫ్తిఖార్ అహ్మద్ చేసిన వ్యాఖ్యలకు ప్రతిస్పందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. పాకిస్తాన్ జోక్యంపై స్పందించిన హరీష్, సహ-అధ్యక్షుడి ప్రవర్తనను విమర్శించడమే కాకుండా, జమ్మూ కాశ్మీర్ అంశంపై భారత్ వైఖరిని మరోసారి స్పష్టం చేశారు.

**S/B P HARISH**

**NSD**

-------------------------
**COLUMBIA PREZ ELECTION**

కొలంబియా అధ్యక్ష ఎన్నికల్లో వామపక్ష అభ్యర్థి ఇవాన్ సెపెడా, ఓటింగ్ జరిగిన మూడు రోజుల తర్వాత తన ఓటమిని అంగీకరించారు. సెపెడా తన ప్రత్యర్థి, వ్యాపారవేత్త అబెలార్డో డి లా ఎస్ప్రిల్లా చేతిలో కేవలం ఒక శాతం కంటే తక్కువ ఓట్ల తేడాతో ఓడిపోయారు. తుది లెక్కింపు కోసం వేచి చూస్తానని మొదట చెప్పిన సెపెడా, నిన్న ఫలితాన్ని అంగీకరిస్తున్నట్లు ప్రకటించారు. అయితే, ఎస్ప్రిల్లాకు మద్దతు పలికిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను తీవ్రంగా విమర్శించారు. కొలంబియా అంతర్గత వ్యవహారాల్లో ట్రంప్ అనవసరంగా జోక్యం చేసుకున్నారని సెపెడా ఆరోపించారు. కాగా, కొలంబియా చరిత్రలోనే 0.96 శాతం ఓట్ల స్వల్ప ఆధిక్యంతో ఎస్ప్రిల్లా విజయం సాధించారు.

**NSD**

------------------------

**IMD-WEATHER**

తెలంగాణ, జార్ఖండ్, మహారాష్ట్ర, ఒడిశా, పశ్చిమ బెంగాల్, కర్ణాటక, కొంకణ్ ,గోవాలోని కొన్ని ప్రాంతాలలో ఈరోజు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది . అలాగే మహారాష్ట్ర, పశ్చిమ మధ్యప్రదేశ్‌లలో ఈదురు గాలులతో కూడిన పిడుగులు పడే అవకాశం ఉందని, రాగల రెండు రోజుల పాటు బీహార్‌లోనూ ఇటువంటి వాతావరణ పరిస్థితులు ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. మరోవైపు, బీహార్, తూర్పు మధ్యప్రదేశ్ , తూర్పు ఉత్తరప్రదేశ్‌లలోని కొన్ని ప్రాంతాలలో వడగాల్పులు వీచే అవకాశం ఉందని ఐఎమ్‌డి అంచనా వేసింది. నైరుతి రుతుపవనాలు గుజరాత్, మధ్యప్రదేశ్‌లోని మరికొన్ని ప్రాంతాలకు, మహారాష్ట్రలోని మిగిలిన ప్రాంతాలకు, ఛత్తీస్‌గఢ్ ,జార్ఖండ్‌లోని మరికొన్ని ప్రాంతాలకు విస్తరించాయని వాతావరణ సంస్థ తెలిపింది.

**NSD**

------------------------

**T20 WC - IND A VS BAN A**

ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్‌లో భాగంగా ఈరోజు మాంచెస్టర్‌లోని ఎమిరేట్స్ ఓల్డ్ ట్రాఫోర్డ్‌లో జరిగే గ్రూప్-ఎ మ్యాచ్ లో భారత్, బంగ్లాదేశ్‌తో తలపడుతుంది . భారత కాలమానం ప్రకారం రాత్రి 7 గంటలకు ప్రారంభం కానుంది. హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలోని భారత మహిళల జట్టు ప్రస్తుతం ఆడిన 3 మ్యాచ్‌లలో 2 గెలిచి గ్రూప్-ఎలో రెండో స్థానంలో ఉంది. బంగ్లాదేశ్ 2 మ్యాచ్‌లు గెలిచినప్పటికీ, రన్ రేట్ కారణంగా నాలుగో స్థానంలో ఉంది.

భారత్ తన చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్‌పై 64 పరుగుల భారీ విజయంతో ఈ టోర్నీ ప్రారంభించింది, ఆ తర్వాత నెదర్లాండ్స్‌పై 95 పరుగుల తేడాతో మరో విజయాన్ని అందుకుంది. అయితే, గత మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాపై భారత్ 6 వికెట్ల తేడాతో ఓటమి పాలైంది.

**NSD**

-------------------------

**TEST - IND A VS SL A**

పురుషుల క్రికెట్‌లో భాగంగా ఇండియా ఎ , శ్రీలంక ఎ జట్ల మధ్య జరిగే రెండు మ్యాచ్‌ల సిరీస్ ఈరోజు ఉదయం శ్రీలంకలోని గాలే అంతర్జాతీయ స్టేడియంలో ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుంది. ఐపీఎల్‌లో 515 పరుగులు చేసి అద్భుతమైన ప్రదర్శన కనబరిచిన ధ్రువ్ జురెల్ ఇండియా ఎ జట్టుకు నాయకత్వం వహిస్తున్నారు.

**NSD**

-------------------------

**FIFA WORLD CUP**

ఫిఫా ప్రపంచ కప్ ఫుట్‌బాల్‌లో భాగంగా అట్లాంటాలో జరిగిన గ్రూప్ సి మ్యాచ్ లో మొరాకో 4-2 తేడాతో హైతీని ఓడించి నాకౌట్ రౌండ్‌లోకి దూసుకెళ్లింది. మొరాకో ఆటగాడు అష్రఫ్ హకీమి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

అంతకుముందు, మయామిలో జరిగిన మ్యాచ్‌లో బ్రెజిల్, స్కాట్లాండ్‌ను 3-0 తేడాతో ఓడించింది. ఈ విజయంతో బ్రెజిల్ గ్రూప్ సి విజేతగా నాకౌట్ దశకు చేరుకుంది. బ్రెజిల్ వరుసగా 15వ సారి ప్రపంచకప్‌లో నాకౌట్ రౌండ్‌కు చేరుకుంది.

**NSD**

------------------------

**SHUKLA MP-I 25.06.2026**

**PM-PRAGATI MEETING**

Prime Minister Narendra Modi chaired the 52nd meeting of PRAGATI, the ICT-enabled multi-modal platform for Pro-Active Governance and Timely Implementation, at Seva Teerth in New Delhi yesterday. During the meeting, Mr Modi reviewed four major infrastructure projects in the Road, Power, Industrial Corridor and Metro Rail sectors across four states, involving an investment of around 30 thousand crore rupees. The projects, aimed at boosting economic growth, regional connectivity, industrial development and public welfare, were reviewed with a focus on timelines, inter-agency coordination and speedy resolution of pending issues.

The Prime Minister stressed that delays in infrastructure projects lead to cost escalation and deprive citizens and industries of timely benefits. He directed the concerned Ministries and State Governments to resolve bottlenecks in a mission-mode and ensure close monitoring of project implementation. The Prime Minister also emphasised the effective use of the PM GatiShakti National Master Plan for efficient planning and timely execution of infrastructure projects. He called for regular updation of project details, utility information, infrastructure layers and clearances on the portal to ensure real-time monitoring and improved coordination among agencies.

The Prime Minister's Office informed that the meeting also reviewed the TB Mukt Bharat Abhiyan. The Prime Minister highlighted the importance of leveraging emerging technologies, including Artificial Intelligence, in the fight against tuberculosis. He suggested involving NCC cadets and MY Bharat volunteers in awareness campaigns, patient follow-

up and community mobilisation efforts. Mr Modi further reviewed grievances related to cyber crime and digital arrest cases. Expressing concern over the growing misuse of digital platforms to defraud citizens, he stressed the need for coordinated, sensitive and time-bound action by all agencies.

Mr Modi underlined the need for clear accountability, faster response mechanisms and stronger coordination among law enforcement agencies, banks and digital platforms. He also called for intensified public awareness campaigns and directed stakeholders to strengthen systems for prevention, reporting, investigation and grievance redressal in cyber fraud cases. He urged states to work towards enabling e-Zero FIR mechanisms for quicker registration and response to cyber fraud complaints.

**CB/ROHAN/SAKLEN/0343**

**SHUKLA MP-I 23.06.2026**
**GOYAL-UK VISIT**

Union Commerce and Industry Minister Piyush Goyal will embark on a three-day official visit to London, United Kingdom today. The Commerce and Industry Ministry said that the visit comes ahead of the entry into force of the landmark India-UK Comprehensive Economic and Trade Agreement (CETA) and the companion Double Contribution Convention (DCC) on 15th of next month. During the visit, Mr Goyal will hold a high-level bilateral meeting with the United Kingdom's Secretary of State for Business and Trade, Peter Kyle. The discussions will focus on preparations for the implementation of the trade pact, including regulatory coordination, customs facilitation and tariff liberalisation commitments aimed at enhancing market access for Indian exports.

The Ministry said two sides will also review the operational roadmap for the DCC, which is expected to support greater mobility of professionals and businesses between the two countries. Discussions will further cover market access in services sectors and measures to strengthen bilateral trade and investment ties. During the visit, Mr Goyal will also address the opening plenary session of the India Global Forum in London on the theme, Capital, Innovation and the UK-India Moment. He will participate in a series of Government-to-Business engagements with industry leaders and

investors as well. The Minister is also scheduled to hold interactions with senior executives of leading global companies, including HSBC and Rolls-Royce, and take part in a business session organised by the UK-India Business Council. He will also lead a roundtable discussion hosted by Asia House with representatives of major global financial and industrial institutions.

The Commerce Ministry said the visit underlines India's commitment to strengthening economic engagement with global businesses and investors and advancing the shared goal of achieving 120 billion US dollars in bilateral trade between India and the United Kingdom by 2030.

**CB/ROHAN/SAKLEN/0456**

**SHUKLA MP-I**
**25.06.2026**

**PM ARMENIA**

Prime Minister Narendra Modi has congratulated Armenia's Prime Minister Nikol Pashinyan and his party on their victory in the recently held Parliamentary elections in Armenia. Mr Modi received a call from his Armenian counterpart earlier yesterday. Prime Minister Modi thanked him for facilitating the evacuation of Indian nationals stranded in Iran following the recent developments in West Asia. In a social media post, Prime Minister Modi said, they reaffirmed the shared commitment to further strengthen the warm and multifaceted partnership between India and Armenia across key sectors. These sectors include trade, defence, technology and people-to-people ties. Mr Modi said he is looking forward to working closely together with Mr Pashinyan to take India-Armenia relations to new heights.

**CB/SUPARNA/MAIL/0520**

**SHUKLA MP-II 25.06.2026**

**COLUMBIA PREZ ELECTION**

The left-wing candidate in Colombia's presidential run-off, Iván Cepeda, has conceded defeat three days after a record number of Colombians cast their vote. Preliminary results released hours after the polls closed showed Cepeda had been beaten by less than a percentage point by his rival, right-wing businessman Abelardo de la Espriella. Cepeda

originally said he would wait for the legally binding final count - which is still under way - but yesterday announced he had decided to accept the result. He criticised US President Donald Trump for his endorsement of de la Espriella. Addressing journalists, Cepeda said, he denounces the open and undue foreign interference in Colombia's internal affairs, in particular the interventions of President Donald Trump. Trump had praised de la Espriella following his win in the first round of the election and labelled Cepeda a radical Left Marxist. After de la Espriella beat Cepeda in the run-off, Trump said he had won easily, even though his 0.96-percentage-point lead was the narrowest win in recent Colombian history for a presidential candidate.

**CB/NET/0419**

**SHUKLA MP-II 25.06.2026**

**TEST - IND A VS SL A**

In Men's Cricket, a two-match Multi-Day Series between India A and Sri Lanka A will begin at the Galle International Stadium in Sri Lanka this morning. The match will begin at 10 AM, Indian Time. Both four-day test matches of the series will be played at the same venue. Dhruv Jurel has been entrusted to lead the India A side, who finished a brilliant IPL campaign scoring 515 runs. The 25-year-old wicket-keeper batter finished as Rajasthan Royal's second-highest scorer in the season and helped his side reaching the playoffs. Jurel has also represented Senior Indian Men's Team in 10 Tests, scoring 478 runs. His most recent international red-ball outing was during the one-off Test against Afghanistan at home earlier this month.

**CHIRAG/NET/0523**

**SHUKLA MP-I 25.06.2026**

**NITIN NABIN - MANGOES**

BJP National President Nitin Nabin has sent specially curated boxes of premium Indian mangoes to diplomats from 82 countries posted in the national capital as part of a unique cultural outreach initiative. The hampers featured four of India's most celebrated varieties including Gir Kesar from Gujarat, Banganapalle from Andhra Pradesh, Dussehri and Benarasi Langra from Uttar Pradesh, each known for its distinctive taste, aroma, and regional identity.

The initiative aims to showcase India's rich horticultural heritage and highlight the global appeal of its most-loved summer fruit. Along with the mangoes, Mr Nabin sent a personal note conveying greetings and underlining the cultural significance of the fruit, which he described as a symbol of hospitality, friendship, and India's agricultural legacy.

The gesture is being viewed as a form of cultural diplomacy, using one of India's iconic fruits to foster goodwill and strengthen engagement with the diplomatic community in the national capital.

India is among the world's largest producers of mangoes, widely appreciated both domestically and internationally for their flavour and quality.

Earlier, Prime Minister Narendra Modi, in his 'Mann ki Baat' programme, talked about different varieties of mangoes in the country and said every region has its own mango with own flavour.

**CHIRAG/IANS/0546**

**SHUKLA MP-II 25.06.2026**

**T20 WC - IND A VS BAN A**

In the ICC Women's T20 World Cup, India will take on Bangladesh in the Group A clash at the Emirates Old Trafford in Manchester today. The match is scheduled to begin at 7 PM, Indian Time. Harmanpreet Kaur-led Women in Blue are currently placed second in Group A, having won 2 out of 3 matches. Bangladesh have also won 2 matches, but they are placed fourth due to lower Net Run Rate.

India began their T20 World Cup campaign against arch rivals Pakistan with a dominant 64-run victory, followed by another 95-run win over Netherlands. However, their winning streak got broken in last match against South Africa where they faced a 6-wicket defeat.

**CHIRAG/NET/0452**

**SHUKLA MP-II 25.06.2026**

**FIFA WORLD CUP**

In Football, Morocco stormed into the knockout rounds beating Haiti 4-2 in an entertaining Group C clash in Atlanta this morning. Haiti will exit the tournament frustrated to not have come up with more. Morocco's Achraf Hakimi was named the Man of the Match for his one goal and one assist.

Earlier, Vinícius Júnior's two goals helped five-time World Cup champion Brazil beat Scotland 3-nil in Miami. With this win, Brazil advanced to the knockout stage as the Group C winner. Vinícius scored in the seventh minute and again just before halftime. Brazil reached the knockout rounds for the 15th consecutive World Cup.

Meanwhile, Qatar got eliminated from the World Cup after a 3-1 defeat against Bosnia and Herzegovina in Seattle. With this win, Bosnia have kept their World Cup campaign alive, relying on other groups to reach the Round of 32 for the first time in the history.

Earlier today, Ruben Vargas and Johan Manzambi scored to guide Switzerland to a 2-1 victory over Canada in their Group B match in Vancouver. Promise David scored a late goal for Canada. With this result, Switzerland topped Group B with 7 points to reach the Round of 32 while Canada reached the knockout stages for the first time ever with 4 points from 3 matches.

**CHIRAG/NET/0612**

**SANJIO EP-I 24.06.2026**

**IMD-WEATHER**

The India Meteorological Department (IMD) has forecast heavy rainfall over parts of the North-Eastern region, Jharkhand, Maharashtra, Odisha, Sub-Himalayan West Bengal, Telangana, Coastal Karnataka, Konkan and Goa tomorrow. The Met Department has also predicted thundersqualls with wind over Madhya Maharashtra, Marathwada and West Madhya Pradesh till tomorrow, while similar weather conditions are likely to prevail over Bihar during the next two days. According to IMD, West Rajasthan is likely to experience dust storm conditions tomorrow.

The IMD forecast heat wave conditions to prevail at isolated places over Bihar, East Madhya Pradesh and East Uttar Pradesh tomorrow. The weather agency said that the Southwest Monsoon has further advanced into some parts of the Northeast Arabian Sea, Gujarat and Madhya Pradesh, the remaining parts of Maharashtra, and some more parts of Chhattisgarh and Jharkhand today.

Meanwhile, the resident of the national capital got relief from the scorching heat after the city received light to moderate rainfall in some parts this evening. According to the IMD, the national capital is likely to witness partly cloudy skies, with a possibility of thunderstorms

accompanied by rain during the afternoon and evening tomorrow. The maximum temperature is expected to range between 38 and 40 degrees Celsius, and the minimum between 26 and 28 degrees Celsius in the city.

**<<<>>> ARZOO/SAKLEN/2010**